# రామకృష్ణారెడ్డి హత్యతో - చలపతి భార్య ఆత్మహత్య లింకు?

*నిజాలు తెరమరుగు - నేరస్తులు కనుమరుగు*

నెల్లూరు టౌన్ బిజెపి అధ్యక్షుడు సహెచ్. రామకృష్ణారెడ్డి హత్య విషయంలో జరిగిన వాస్తవానికి, జరుగుతున్న ప్రచారానికి, పోలీసు దర్యాప్తుకు పొంతన వున్నట్లు కన్పించడం లేదు. నెల్లూరు నుంచి ఢిల్లీ స్థాయి వరకు రాజకీయ సంచలనం రేపిన ఈ కేసు విషయంలో ఏమి మాట్లాడితే ఏమి తంటా వస్తుందోనని భయంతో ఎవరి పాటికి వారు, ఎవరికి అనుకూలమైన కథనాలు వారుగా ప్రచారం చేస్తున్నారు. పోలీసు సైతం దర్యాప్తు జరపడం లేదనే నింద తమ మీద పడకుండా, అట్లని సీరియస్ విచారణ జోలికి పోకుండా - కర్రవిరగక, పాము చావక అన్న ధోరణిలో వ్యవహరిస్తున్నారు.

*ఖర్చుకు భయపడి బాడీగార్డుల తొలగింపు*

ఈ కేసులో బిజెపి ప్రధాన ఆరోపణ సిపిఎం నేతలే పథకం వన్ని, తమ గూండాల చేత చంపించారని. సిపిఎం నేతలు చెప్పేది - ఇందులో తమకు ప్రమేయం లేదని! మధ్యలో పోలీసులకు చెంపదెబ్బ, గోడ దెబ్బ రెండూ తగుల్తున్నాయి. రామకృష్ణారెడ్డి ప్రాణానికి ప్రమాదం వుందని పోలీసుకు ముందుగా తెలిసినా రక్షణ కల్పించకుండా, నేరస్తులుగా అనుమానించే వారిని కట్టడి చేయకుండా ఈ హత్యకు పోలీసులే పరోక్ష కారకులని బిజెపి వారు నిందిస్తున్నారు. నిందితుల అరెస్టుకు ఉద్యమం నడుపుతున్నారు. రోజూ ఎక్కడో ఒకచోట రాస్తారోకో, ధర్నా జరుగుతూనే వున్నాయి. బిజెపి జాతీయ నాయకుడు ఎం. వెంకయ్యనాయుడు కూడా నెల్లూరు వచ్చి, రామకృష్ణారెడ్డి భార్యను పరామర్శించి, పోలీసుల మందకొడితనంపై అసంతృప్తి ప్రకటించి వెళ్లారు. ఇంకొక ప్రక్క సిపిఎం ఎమ్మెల్యే జక్కా వెంకయ్య తమ పార్టీ కార్యకర్తలను అక్రమంగా, అన్యాయంగా అరెస్టు చేసి, వేధిస్తున్నారని పోలీసులను తిరుతున్నారు. ఈ రాజకీయ రభస మధ్య అసలు నిజాలు మరుగున పడిపోతున్నాయి. అసలు నేరస్తులు కనుమరుగై పోతున్నారు.

*చలపతి భార్య ఆత్మహత్య- బావమరిది ప్రతిజ్ఞ!*

జమీన్‌రైతు ప్రత్యేక ప్రతినిధి ఈ హత్య విషయమై సేకరించిన సమాచారం ప్రకారం - రామకృష్ణారెడ్డి హత్యకు, గత జూన్ నెలలో జరిగిన సిపిఎం కార్యకర్తలుగాను చలపతి, వెంచయ్యల హత్యలకు ప్రత్యక్ష సంబంధం కన్పిస్తుంది. ఆ రెండు జంట హత్యలలో రామకృష్ణారెడ్డికి ప్రమేయం వుందని సిపిఎం నేతలు ఎప్పుడో నిర్ధారణకు వచ్చారు. అయితే సాక్ష్యాలు లేనందువల్ల అతడిపై కేసు దాఖలు కాలేదు. కాని, సిపిఎం నుంచి తనకు ప్రాణ ప్రమాదం వుంటుందని రామకృష్ణారెడ్డి భయపడుతుండేవాడు. అందుకోసం తన చుట్టూ 15 మంది బిజెపి రౌడీలను రక్షణ వలయంగా వుంచుకొని తిరిగేవాడు. స్వంతానికి ఒక కారు కొనుగోలు చేయడం కూడా ఆ భయంతోనే! స్కూటర్‌లో తిరిగితే రక్షణ వుండదని భావించారాయన. అయితే 15 మంది బాడీగార్డులను మెయింటైన్ చేయడం చాలా ఖర్చుతో కూడుకున్న పని కావడంతో ఇటీవలే వారిని తొలగించి, ఒకరిద్దరిని మాత్రం వెంట వుంచుకొని తిరిగేవాడట.

*పార్టీకి సమాచారమే లేవ్వు సంఘటన తెలియదా?*

ఇదిట్లా వుంటే గత జూన్‌లో హత్యకు గురైన చలపతి భార్య, ఈ మధ్యనే

తరువాత 7వ పేజీలో

వనితల ప్రత్యేక షోరూమ్
B
వివాహ వేడుకలకు కంచి సొసైటీ పట్టుచీరల ప్రత్యేక నిలయం
ప్రారంభోత్సవ కానుకగా బంగారు బహుమతులు గెల్చుకోండి
ప్రతి రూ.2[illegible]/-లు కొనుగోలుపై గిఫ్ట్‌కూపన్ ఇవ్వబడును

| ప్రతిశనివారం డ్రా | ఉగాది బంపర్ డ్రా |
| --- | --- |
| 1st Prize 10 గ్రా. బంగారం<br>2nd Prize (5 గురికి) రూ.1000లు విలువ గల చీరలు | 1st Prize 100 గ్రా. బంగారం<br>2nd Prize 50 గ్రా. బంగారం<br>3rd Prize 25 గ్రా. బంగారం<br>4th Prize రూ.1000ల విలువ గల చీరలు (10 మందికి) |

B బొమ్మన సిల్క్ ప్యాలెస్ B
కాపువీధి, నెల్లూరు
ఫోన్ : 333368

విమల్ జంక్షన్‌లో వస్త్రములు కొనండి ! వెండి వస్తువులు ఉచితంగా పొందండి !!
ప్రతి రూ. 1000/- కొనుగోలుపై ఒక వెండి నాణెం ఉచితం.
ప్రతి రూ. 2000/- కొనుగోలుపై ఒక వెండి కప్ ఉచితం.
ప్రతి రూ. 4000/- కొనుగోలుపై ఒక వెండి గ్లాస్ ఉచితం.
అన్ని మిల్లుల సూటింగ్స్, షర్టింగ్స్, జెంట్స్ రెడీమేడ్స్, లేటెస్ట్ డిజైన్లలో వచ్చివున్నవి. విచ్చేయండి.
విమల్ జంక్షన్ కాపువీధి, నెల్లూరు-1. ఫోన్: 325420
Raymond • DIGJAM • Van Heusen • Gembert

LOUIS PHILIPPE ◆ VAN HEUSEN ◆
ESTABLISHED 1974 Allen Solly NOTTINGHAM ENGLAND
◆ PETER ENGLAND ◆ BYFORD



Announcing the Opening of
DRESS CIRCLE
(AN EXCLUSIVE MEGA MEN'S WEAR SHOW ROOM)
at 16/1032, Trunk Road, Opp. Chandana Saree Mandir, Nellore.
on Sunday, 7th February, 1999
at 12-20 p.m.
PHONE : 332444
DC
Shirts, Trousers, Blazers, T. Shirts, Ties, Belts and a Whole lot of formal and Casual Wear for all Occasions.

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. Offset Printing at Aruna Graphics, Nellore